

మహేశ్వరం ఎమ్మెల్యేగా సబితా ఇంద్రారెడ్డి భారీ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా శ్రీశైల దేవస్థానం, మౌన స్వామి ఆశ్రమ పీఠాధిపతి, అలంపూర్ జోగులాంబ, ప్రత్యంగిరా దేవాలయాల్లో పీఏసీఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి.. మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, రాష్ట్ర యువనాయకుడు కార్తీక్‌రెడ్డికి ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

*– మహేశ్వరం, డిసెంబర్ 18*



## ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం



మంత్రి పొన్నం ప్రభాకర్‌ను శాలువాతో సన్మానిస్తున్న జంగారెడ్డి

కందుకూరు. డిసెంబర్ 18 : ప్రతి గ్రామానికి రవాణా సౌకర్యం కల్పిస్తామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జిల్లా పరిషత్ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి సోమవారం మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కరోనా సమయంలో అనేక గ్రామాలకు ఆర్టీసీ బస్సులు రద్దు చేశారని దీంతో ప్రజలతో పాటు వ్యాపారస్తులు, విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని చెప్పగా.. మంత్రి ప్రభాకర్ మాట్లాడుతూ.. రద్దయిన గ్రామాలతో పాటు ఇతర గ్రామాలకు కూడా బస్సు సౌకర్యం కల్పిస్తానని తెలిపారు.

## ఘనంగా తానా అమ్మ నాన్న గురువు పద్యార్చన




కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

హయత్‌నగర్, డిసెంబర్ 18: హయత్‌నగర్‌లోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో తానా అమ్మనాన్న గురువు పద్యార్చన సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉత్తర అమెరికా తెలుగు సంఘం తానా, వంద దేశాల్లోని వందకు పైగా తెలుగు సంఘాల సమన్వయంతో వందే విశ్వమాతరమ్ పేరుతో చిగురుమళ్ల శ్రీనివాస్ వంద దేశాల్లో శాంతి సద్భావన యాత్ర నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి తానా అధ్యక్షుడు నిరంజన్ శంగవరపు తానా, పూర్వ అధ్యక్షుడు జయశేఖర్ తాళ్లూరి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జైపాల్‌రెడ్డి, డైరెక్టర్ సురేశ్‌రెడ్డి, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

మహేశ్వరం, డిసెంబర్ 18: రేషన్ బియ్యాన్ని పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవని పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ డిప్యూటీ తాసీల్దార్ రఘునందన్ తెలిపారు. సోమవారం మహేశ్వరం మండల కేంద్రంలోని పౌరసరఫరాల సంస్థ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు పులిమామిడి లక్ష్మినారాయణ గౌడ్, పౌర సరఫరాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సరూర్‌నగర్ రైతు బజార్ వద్ద పర్యటిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ట్రాఫిక్ అధికారులు



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన ఖాద్రి కాలనీవాసులు

# ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు

**● ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి**

ఎల్బీనగర్, డిసెంబర్ 18: వాహనదారులకు ఇబ్బందులు లేకుండా వ్యాపారాలను చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి సూచించారు. సరూర్‌నగర్ రైతుబజార్ సర్వీస్‌రోడ్డులో వ్యాపారాలు చేసుకుని చిరు వ్యాపారుల సమస్యలు తెలుసుకునేందుకు ట్రాఫిక్ ఏసీపీ నవీన్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధి వ్యాపారాలు చేసుకుంటున్న సమయంలో ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలన్నారు. వీధి వ్యాపారులు క్రమ పద్ధతిలో వ్యాపారాలు నిర్వహించని సమయంలో ప్రజలు పోలీస్ కంట్రోల్ రూంకు ఫోన్‌లో ఫిర్యాదులు చేస్తే స్థానిక పోలీసులు చర్యలు తీసుకునేందుకు వస్తారన్నారు. మీరు ఇబ్బంది పడకుండా ప్రజలను కూడా ఇబ్బందులకు గురి చేయకుండా చిరు వ్యాపారులు తమ వ్యాపారాలు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ నవీన్‌రెడ్డి, ఇన్‌స్పెక్టర్ జితేందర్‌రెడ్డి, కొత్తపేట రైతుబజార్ ఈఓ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

### ఖాద్రి కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి..

*హయత్‌నగర్, డిసెంబర్ 18:* నియోజకవర్గంలోని ఖాద్రి కాలనీలో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి తెలిపారు. సోమవారం హస్తినాపురం డివిజన్‌లోని ఖాద్రి కాలనీలో వీధి దీపాలు, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ లైన్లు ఏర్పాటు చేయాలని కోరుతూ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కాలనీవాసులు కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ వార్డు మెంబర్ సయ్యద్ పాష భాయ్, డివిజన్ జనరల్ సెక్రటరీ సయ్యద్ అబ్బాస్, జమీర్ భాయ్, ఖయ్యూం భాయ్, రషీద్, జాబ్రి భాయి, నజీమ్ భాయి, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు త్వరగా పూర్తిచేయాలి

బడంగ్‌పేట్, డిసెంబర్ 18: అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని బడంగ్‌పేట్ మేయర్ చిగురింత పారిజాతానర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్ తెలిపారు. సోమవారం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 15,16 డివిజన్‌లలో జరుగుతున్న నిర్మాణ పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో నాణ్యతాప్రమాణాలు పాటించాలని సూచించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని పనులను శరవేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, డీఈఈ జ్యోతిరెడ్డి, కార్పొరేటర్ బండారి మనోహర్, ఎర్రజైహింద్, నాయకులు బి.జంగయ్య, ఏఈఈ వినీల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న మేయర్ పారిజాత, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్

## కెమికల్ దుర్వాసనలు రాకుండా చర్యలు

మన్సూరాబాద్, డిసెంబర్ 18: ఆటోనగర్ పారిశ్రామిక వాడ ప్రాంతం నుంచి వస్తున్న కెమికల్ దుర్వాసనలను అరికట్టేందుకు చర్యలు చేపడుతున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి తెలిపారు. మన్సూరాబాద్ డివిజన్ పరిధి ఆటోనగర్ పారిశ్రామిక వాడ నుంచి గత సంవత్సరం మాదిరిగానే తిరిగి కెమికల్ వాసనలు వస్తున్నాయని.. దీని వలన ప్రజలు అనారోగ్యాల బారినపడుతున్నారని పరిసర కాలనీల ప్రజలు చేసిన ఫిర్యాదు మేరకు సోమవారం కార్పొరేటర్ ఆటోనగర్ పారిశ్రామిక వాడతో పాటు డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరం ఇదే విధంగా కెమికల్ వాసనలు వస్తుండేవని.. ప్రస్తుతం చలి ఉష్ణోగ్రతలు తక్కువగా ఉండటం వలన అటవీ ప్రాంతంలో నిల్వ ఉన్న నీటి ద్వార దుర్వాసన వస్తుందని తెలిపారన్నారు. డ్రోన్ పరికరాల సహాయంతో నిల్వ ఉన్న నీటిలో స్ప్రే చేయించి దుర్వాసన రాకుండా చర్యలు చేపడుతామని తెలిపారు.

**BEFORE HON'BLE DISTRICT CONSUMER COMMISSION, R.R. DISTRICT: AT:: L.B.NAGAR.**
**C.C. No. 278 of 2023.**

Between:-
Sri Manchikanti NIRANJAN, ....Complainant.
AND
M/s. Bhavithasri Chit Funds, Pvt. Ltd & Ors. ...Opposite Parties.

To,
The Branch Manager,
M/s. BHAVITHASRI CHIT FUNDS, Pvt. Ltd,
H.No. 3-4/1, Near Khajana Jewellers, Chaitanyapuri,
Dilsukhnagar, Hyderabad -500 035.
OPPOSITE PARTY No.4.

Please take notice that above C.C. No. 278/2022 is Posted on **10-01-2024** for your appearance.

Hence you are hereby summoned to appear in the said court either in person or by an Advocate on 10-01-2024 at 10.30 AM., failing which the matter will be decided in your absence as per law.

"By order of the Hon'ble Consumer Forum"

Sd/- **K. VENKATA CHARY & K. VIJAYA KUMAR, Advocates**
Flat No. 101, Aditya Mansion Apts,
Kamala Nagar, ECIL Post, Hyderabad-062.
**Ph. No.9885000754**

## దోమలు వృద్ధిచెందకుండా చర్యలు చేపట్టాలి

మన్సూరాబాద్, డిసెంబర్ 18: నాగోల్ డివిజన్ పరిధి రాక్‌టౌన్‌కాలనీలోని వార్డు కార్యాలయంలో సోమవారం ఎంటమాలజీ, ఏఎల్ఓ విభాగం అధికారులతో కార్పొరేటర్ చింతల అరుణ సమావేశమై దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. నాగోల్ డివిజన్ మూసీ పరీవాహక ప్రాంతంలో ఉన్న మూడు చెరువుల్లో దోమలు వృద్ధి చెందకుండా ఉండేందుకు సంబంధిత విభాగం సిబ్బంది చర్యలు తీసుకోవాలన్నారు. ఎంటమాలజీ అధికారి రజనీ, ఎంటమాలజీ విభాగం ఏఈ రవీందర్‌రెడ్డి, ఈఎఫ్ఏ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు

మన్సూరాబాద్, డిసెంబర్ 18: మన్సూరాబాద్ డివిజన్ పరిధి సెంట్రల్‌బ్యాంకు కాలనీలో కొంగరి నర్సింహారావు ఆధ్వర్యంలో క్రిస్టియన్స్ మినీ క్రిస్మస్ వేడుకలతో పాటు సువార్త సభలను ఘనంగా జరుపుకొన్నారు. బిషప్ రాబర్ట్, బిషప్ జీబరాజు, పాస్టర్ ప్రేమ్ రాజు ముఖ్య అతిథులుగా హాజరై సువార్త సభలను ఉద్దేశించి ప్రసంగించారు. పలు కాలనీల అధ్యక్షులు సీహెచ్. మధుసూదన్‌రెడ్డి, జె. తిరుమల్‌రెడ్డి, ఎస్ఎల్. నర్సింహారావు, వి. రామస్వామిగౌడ్, నాయకులు బుడ్డ సత్యనారాయణ, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు

చంపాపేట, డిసెంబర్ 18: సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి మహోత్సవాల్లో భాగంగా సోమవారం కర్మన్‌ఘాట్ ధ్యానాంజేయ స్వామి ఆలయ ప్రాంగణంలోని సుబ్రహ్మణ్య స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఎం.శ్రీనివాస శర్మ, ఆలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, బిల్లకంటి కిరణ్‌కుమార్ గుప్తా, ఆనంద్ గౌడ్, మధుసాగర్, చీర తిరుమలేశ్, గూడూరు మధుసూదన్‌రెడ్డి, యాదగిరి, బీసుకుంట్ల సతీశ్‌గౌడ్, నాగోని శ్రీనివాస యాదవ్, శైలజ, చేగోని సురేశ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

